## పరిచయం:

# నాయకుని వెంబడించుడి!

## (1 థెస్సలొనీకయులకు)

యితరులకు ప్రయోజనకరమైన మరియు సహాయకరమైన జీవితములను మనము ఎట్లు జీవించగలము? ఈ ప్రశ్నకు జవాబునిచ్చుటకు సహాయపడునట్లు క్రొత్త నిబంధన పుస్తకాలు మనకు రెండు దృక్పథాలను యిస్తున్నాయి.

మొదట, నూతన నిబంధన మనకు దేవుని రూపచిత్రాన్ని మరియు ప్రజల రూప చిత్రాన్ని అందిస్తున్నది. దేవుడు యేసును పంపి మరియు ఆయన భూసంబంధమైన జీవితాన్ని సువార్తలలో మన నిమిత్తము నమోదు చేయించాడు. యేసు దేవుని తత్వము యొక్క మూర్తిమంతమునై యున్నాడు (హెబ్రీయులకు 1:3). మత్తయి, మార్కు, లూకా మరియు యోహానులలో యేసు ఆలోచించినవాటిని, చెప్పినవాటిని మరియు చేసినవాటిని మనము చదివినప్పుడు దేవుడు ఏమి ఆలోచించగలడో, దేవుడు ఏమి చెప్పునో, మరియు దేవుడేమి చేయునో మనము కనుగొనగలము.

రెండవది, క్రొత్త నిబంధన మనకు దేవుని ప్రజల రూపచిత్రాన్ని అందించుచున్నది. యేసు జీవితములో ప్రత్యక్షపరచబడిన దేవుని గూర్చి బోధించినప్పుడు ప్రజలు ఎలాగు ప్రత్యుత్తరమిచ్చారో అపొస్తలుల కార్యములు మనకు చూపుచున్నది. ఈ ప్రజలు స్పందించి తన స్నేహితులు కావాలని దేవుడు కోరుకొనుచున్నాడు; మరియు ఇది దేవుని ఉద్దేశమని సువార్తికులు బోధించారు (అపొస్తలుల కార్యములు 17:26, 27) ఈ స్నేహము ఎలా వాస్తవమగునో కూడ వారు బోధించారు (అపొస్తలుల కార్యములు 17:30). యేసు జీవితముతో తమ జీవితాలను పోల్చుకొన్నప్పుడు నానారకాల ప్రజలనుండి, నాగరకతనుండి మరియు నమ్మకాలనుండి వచ్చిన ప్రజల ప్రత్యుత్తరాలు అపొస్తలుల కార్య గ్రంథము నమోదిస్తుంది. అనేకులు వారి జీవితములను మార్చుకొనుటకు తిరస్కరించిరి, కాని కొందరు దేవునితో స్నేహము చేయు అవకాశమును అంగీకరించి క్రైస్తవులైయిరి. అపొస్తలుల కార్యములు చదువుట ద్వారా నేడు దేవుని యొక్క రక్షణావకాశమునకు సరైన విధముగా ప్రత్యుత్తరము యిచ్చుటను చూడగలము.

దేవుని లక్షణాలకు మరియు నూతన క్రైస్తవుల లక్షణాలకు మధ్యవున్న వ్యత్యాసమునుబట్టి పోరాడుతున్న నూతన క్రైస్తవులకు సహాయపడుటకు క్రొత్త నిబంధన పత్రికలు లేక లేఖలు వ్రాయబడినవి. సంఘములోని యితరుల గుణగణాలను మరియు మన స్వభావమును అర్థము చేసుకొనుటకు ఆ పుస్తకాలు సహకరిస్తాయి. వ్యక్తిగతంగాను మరియు సంఘములోని దేవుని ప్రజలుగాను, ఫలభరితమైన మరియు ప్రభావవంతమైన క్రైస్తవులుగా మన జీవితములో దేవుడు ఎలాగు పనిచేయునో ఆ పుస్తకాలు వివరిస్తున్నాయి.

మొదటి థెస్సలొనీయులకు వ్రాసిన పత్రిక గ్రీకు పట్టణమునకు ఉత్తరమున ఉన్న మాసిదోనియాలోని థెస్సలొనీకా పట్టణములోని నూతన క్రైస్తవులకు వ్రాయబడినది (ఇప్పుడు

ఇది సలోనిక అని పిలువబడుతుంది), పౌలు, సిల్వాను (లేక సీల), మరియు తిమోతియు ఫిలిప్పీలో వాక్యము ప్రకటించిన తరువాత బెరయా, ఏథెన్సు, మరియు కొరింథీ పట్టణములకు వెళ్ళుటకుముందు అక్కడకి వెళ్ళియుండిరి. థెస్సలొనీకయలో కొంతమంది దేవుని సందేశానికి సంతోషముగా ప్రత్యుత్తరమిచ్చారు. దేవుని వాక్యమును విశ్వసించుటకు తిరస్కరించినవారు వీరియెడల దురుసుగా వ్యవహరించినప్పటికి కొంతమంది వాక్యమును స్వీకరించారు అని దీని అర్థం (అపొస్తలుల కార్యములు 17:1–9). మొదటి థెస్సలొనీయులకు వ్రాసిన పత్రిక ఈ సువార్తికులు ఆ పట్టణమును విడిచి వెళ్ళిన తరువాత అక్కడున్న నూతన క్రైస్తవులకు వ్రాసిన రెండు పత్రికలలో మొదటిది. నూతన క్రైస్తవులు విశ్వాసములో నిలిచియుండుటకును, దేవునితో ఉన్న తమ సంబధమును మరియు ఒకరియెడల ఒకరు కలిగియున్న సంబంధమును అభివృద్ధి పరచుకొనుటకును ఈ పత్రిక రచించబడింది.

యితరులతోను, ప్రత్యేకించి తోటి క్రైస్తవులతోను కలిసి ఎలా పనిచేయాలో సువార్తికులకు మరియు ఉపదేశకులకు ఒక ముఖ్యమైన పాఠమును ఈ పుస్తకము అందించుచున్నది. ప్రభువైన యేసుని వెంబడించుటకు ఒకరికొకరు మరియు మన కుంటుంబాలకు ఎలా సహాయపడగలము?

## క్రీస్తును వెంబడించుటలో గతములో సాధించినవి

ప్రజల జీవితములోని మంచిని గుర్తించేలా చేసి మరియు ఆ మంచి లక్షణాల విలువలను గూర్చి మనసుకు హత్తుకొనేటట్టు చేస్తూ ప్రజలకు సహకరించడము మొదటి మార్గమైయున్నది. ప్రజల జీవితములో కనుగొనిన ఏ మంచైనా భవిష్యత్తు అభివృద్ధికి పునాదిగా ఉండగలదు. ప్రజలు వృద్ధిచెందులాగున సహకరించుటలో తరుచూ మనము దేవుడు యింతకు మునుపే వారి జీవితాలలో విలువైనవిగా లెక్కించిన క్రియలను మరియు తలాంతులను నిర్లక్ష్యము చేస్తుంటాము. దేవుడు యితరులలోని మంచిని నొక్కి చెప్పాలనుకుంటున్నాడు.

1 థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రిక యొక్క రచయిత ఈ పద్ధతిని ఉపయోగించాడు. ఈ ప్రజలు తమ క్రైస్తవ జీవితములోని తొలి మాసాలలోను మరియు సంవత్సరాలలోను ప్రారంభించిన దైవ సంబంధమును మరియు ఒకరితొనొకరు కలిగియున్న మంచి సంబంధమును జ్ఞాపకము చేస్తూ యీ పత్రికను ప్రారంభించాడు (1:6, 9, 10). ఈ పత్రికలోని దాదాపు సగ భాగమైన, మొదటి మూడు అధ్యాయాలు ఈ పత్రికలోని ముఖ్యమైన భాగమైయుంది.

థెస్సలొనీకయులు దేవునిని అనుసరించుట యొక్క ప్రాముఖ్యతను గ్రహించిరి మరియు సువార్తను దేవుని సందేశము అని ప్రత్యుత్తరం యిచ్చుట ద్వారా ఆ విశ్వాసమందు నడచుకొనిరి (2:13). యేసు ద్వారా వారు దేవుని అనుచరులైరి. తోటి క్రైస్తవుల జీవితములను గమనిస్తూ, దేవుని దృక్పథమును అనుసరిస్తూ మరియు తమ క్రియలను ప్రదర్శించినవారి జీవితాలు దేవునిని వెంబడించుటలో సహాయపడగల ఒక సాధనముగా వారు గ్రహించారు. థెస్సలొనీకయులు దేవుని ప్రజలైన యితరుల మాదిరిని అనుసరించుచున్నారు (1:6; 2:14), మరియు యితర క్రైస్తవులు వారిని అనుసరించులా వారు దేవుని సంబంధికులైన మాదిరిలుగా యున్నారు (1:7). ఈ నూతన క్రైస్తవులు తమ గత జీవితములోను, మరియు వర్తమాన జీవితములోను ఏవి దేవుని దృష్టిలో విలువైనవిగా యున్నవో గుర్తించులాగున ఈ

సంఘటనలన్నియు గొప్ప సంతోషముతో ఈ పుస్తకములో జ్ఞాపకం చేయబడినాయి.

బోధకులుగా, మరియు సువార్తికులుగాను, తల్లిదండ్రులుగా మరియు పిల్లలకు మాదిరిగా ఉన్న వయోజనులుగాను, మరియు క్రీస్తునందు సహోదరి సహోదరలుగాను మనమే యితరులలోని మంచిని చూడవలసినవారమై యున్నాము. వారి మంచి క్రియల యొక్క విలువను మరియు వారి తలాంతుల యొక్క బలమును అర్థముచేసుకొనుటకు సహకరించవలసినవారమై యున్నాము. వారు సాధించిన విజయము దేవుడు ఎరిగియున్నాడని వారు గ్రహించులాగును చూడవలెను.

చేసిన మంచికై మెప్పు అనేది యితరులతో మంచి సంబంధాన్ని కొనసాగించుటకైన మంచి విధానము మరియు వారి అభివృద్ధిలో వారికి సహకరించుటయైయున్నది. మేలైన లక్షణాలను నిర్లక్షపరచినప్పుడు లేదా గుర్తింపులోనికి తీసుకోనప్పుడు మన సంబంధ బాంధవ్యాలకు భంగం కలుగజేస్తాయి మరియు యితరులు వృద్ధి చెందుటకైన మన ప్రయత్నాలు ఆట ంకపరచబడును.

తల్లిదండ్రులనుండి మాత్రమే విమర్శనలను వినేటటువంటి పిల్లలు తమలోని గుణా లను తల్లిదండ్రులు గుర్తించలేదని లేదా తమను ప్రేమించుటలేదనుకొనే అవకాశం కలదు. దాని ఫలితమేమనగా, తల్లిదండ్రుల మరియు పిల్లల మధ్య సంబంధాలు తెగిపోవటము; తల్లిదండ్రుల యొక్క సలహాలు ప్రభావములేనివిగా మారును. యింకొకవైపు తల్లిదండ్రులు పిల్లలకు తమ ప్రేమను గూర్చి హామీ యిచ్చినట్లైయితే, మరియు వారి యొక్క క్షేమాభివృద్ధిలో ఆసక్తి కనపరిచినట్లైయితే అప్పుడు ఆ పిల్లలు వారి యొక్క తల్లిదండ్రుల సలహాలను మరియు ఉదాహరణలను ఎంతో ఆసక్తితో స్వీకరిస్తారు. తల్లిదండ్రులు పిల్లలకు ఆజ్ఞాపించుటను ప్రేమిస్తారు అని ఆలోచించుటకంటే, తమ తల్లిదండ్రులు ప్రేమిస్తారని విశ్వసించాలి.

అదే విధముగా, వయోజనులు యితరులను స్నేహితులని మరియు సహోదరులని గౌరవించుటకంటే, విమర్శకులని, మరియు తీర్పరులని భావిస్తారు. వారి యొద్దనుండి వారు వినేదంతా విమర్శయైతే లేదా ఆజ్ఞలైయుంటే అవి బోధించేవారి యొక్క జీవితాలలో ఉదాహరించబడినవి కావు. దేవుని వాక్యము ప్రజల జీవితములలోని మంచిని గుర్తించుటకు మనకు సహకరించును.

యితరులలోని మంచిని గుర్తించడానికి ప్రయత్నము చేద్దాము. మంచి క్రియలను, గతములో సాధించిన విజయాలను, ఉపయోగించిన తలాంతులను, మరియు కొనసాగించబడిన మంచి సంబంధబాంధవ్యాలను ఎల్లప్పుడు ప్రత్యేకపరచి చూపండి. యితరుల జీవితములోని మంచిని, వారి కుటుంబ సంబంధాలను, వారు స్థానిక సంఘముతో పాల్గొనుటును, వారి దైనందిక జీవితాలలోని మంచికొరకై చూడండి.

అపొస్తలుడైన పౌలు ఫిలిప్పీయులకు వ్రాసినప్పుడు, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటిమీద ధ్యానముంచి వాటికొరకై చూడమని సహోదరులను ప్రోత్సహించాడు (ఫిలిప్పీయులకు 4:8). తన యొక్క సొంత విధానాన్నే అనుసరిస్తూ పౌలు థెస్సలొనీకయులకు వ్రాసిన ఈ లేఖలో వారి జీవితాలలోని ఈ గుణములను జ్ఞాపకముచేస్తూ వారిని పొగిడెను. యితరులతో మనము కలిగియున్న సంబంధాలలో ఆయన మాటలు ఎంతో గొప్ప ఉదాహరణలు. యితరుల మంచి క్రియలకై మనము దేవునికి కృతజ్ఞతలు చెల్లించవలసినవారమైయున్నాము.

అప్పుడు వారు దేవుని దృష్టిలోను మరియు మన దృష్టిలోను వారి మంచి క్రియల యొక్క విలువను ఖచ్చితముగా తెలుసుకొనునట్లు చేయవచ్చును! యిట్టిది వారి శిష్యత్వములో వారిని ప్రోత్సహించును.

## యేసును వెంబడించుటలో భవిష్యత్ అభివృద్ధి

మనము ప్రజలకు సహకరించగల రెండవ మార్గమేదనగా క్రీస్తులో వారి యొక్క భవిష్యత్ అభివృద్ధి విలువను ప్రత్యేకపరచి చూపుట. లోకముకొరకైన తన సంకల్పములో దేవుడు మనలో ప్రతి ఒక్కరిని ఉపయోగించుకోవాలనుకుంటున్నాడు. ఆయనను మన జీవితములను నడి పించుటకై అనుమతించినట్లైయితే ఆయన మనలను ఉపయోగించుకొనును.

1 థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రికలో క్రైస్తవులు వారి యొక్క ప్రారంభాలపై వృద్ధిని సాధిస్తూ పరిణితి చెందుటకై ఎదగవలసినదిగా వారిని ప్రోత్సహించుటకై ఉపయోగించబడింది. 4వ అధ్యాయము "మెట్టుకు" అనే మాటతో ప్రారంభమౌతుంది, పత్రికను ముగించుటకు అలా ప్రారంభించలేదు గాని, యింతకు ముందే సాధించినవాటిపై ఆధారము చేసుకొని భవిష్యత్ అభివృద్ధి కొరకు తన ఉపదేశము సిద్ధపరుస్తున్నాడు (4:1, 10). నూతన క్రైస్తవులు అభివృద్ధి చెంది పరిణితి సాధించునట్లుగా సహకరించుటకై చివరి రెండు అధ్యాయాలు సూచనలను అందించుచున్నాయి.

పాపములు తప్పక బయలుపరచబడాలి మరియు పశ్చాత్తాపపడాలి. అబద్ధ బోధలనుండి మరియు శోధనలవలననైన ప్రమాదములను గూర్చి క్రైస్తవులు బోధించ బడవలసినవారైయున్నారు. అయినప్పటికి, క్రైస్తవ పరిపూర్ణత అనేది కేవలము పాపమును గుర్తించి దానిని తప్పించుకొనుటవలన సాధించబడదు. పాపము విసర్జించి వారిలో యింతకు ముందేయున్న మంచిని పెంపొందించుకొనుచూ యేసు క్రీస్తు అను వారి యొక్క నాయకుని అనుసరిస్తు ఉన్నప్పుడు మాత్రమే నిజమైన వృద్ధి అనేది వచ్చును. మనము ప్రజలకు వారి యొక్క గత వృద్ధినిబట్టి కృతజ్ఞత తెలిపిన తరువాత పరిపూర్ణులగుట ఎలా అనునది వారికి చూపుటకై దేవుని వాక్యమును ఉపయోగించమని మనము వారిని బలవంతపెట్టవచ్చును.

ప్రతి క్రైస్తవునికి ఎదుగుటకు శక్తికలదు. అనేక నిదర్శనాలలో, ప్రజలు ఎదుగుటకు కనీసం ప్రయత్నించనివారుగానున్నారు; వారికి ఎదుగవలసిన అవసరం లేదని లేదా ఎదుగలేమని ముగించారు. యితరుల యెడల యిటువంటి వైఖరి కలిగియుండుటనుబట్టి బోధకులు అపరాధులైయున్నారు. మన విద్యార్థులయెడల మనము అటువంటి వైఖరి కలిగియున్నట్టయితే, పరిణితి చెందునట్టుగా కృషిచేయుటకు మనము వారికి సహకరించుట అసంభవమగును.

పౌలు ఫిలిప్పునందు క్రైస్తవులకు వ్రాస్తూ యిలా అన్నాడు, "మీలో ఈ సత్‌క్రియ నారంభించినవాడు యేసుక్రీస్తు దినమువరకు దానిని కొనసాగించునని రూఢిగా నమ్ముచున్నాను" (ఫిలిప్పీయులకు 1:6). అదేవిధంగా, ఆయన థెస్సలొనీకయుల వృద్ధిని గూర్చి నాలుగు సార్లు వారికి కృతజ్ఞతలు తెలిపి వారు, "వర్థిల్లునట్లు," "అభివృద్ధినొందునట్లు," "అధిగమించునట్టు," మరియు "క్షేమాభివృద్ధి చెందుటకు" (3:12; 4:1, 10; 5:11) వారిని ప్రోత్సహించాడు. మనము మన తోటి క్రైస్తవుల బలము విషయములో కూడ నమ్మకమును వృద్ధి చేస్తూ అదే రకమైన నమ్మకమును వ్యక్తపరచవలసినవారమైయున్నాము.

దేవుడు మనలో ప్రతి ఒక్కరి కొరకు ప్రణాళికను కలిగియున్నాడు. క్రొత్త నిబంధన పత్రికలే దానికి రుజువులైయున్నాయి. మనము వృద్ధి చెందుటకు ఈ పత్రికలు మనకు సహకరిస్తాయి. ఒకసారి యితరులలోని క్రైస్తవ్యంలో మంచి ప్రారంభము యొక్క విలువను వారికి చూపించిన తరువాత వారు ఎదుగుటకు అవసరమైన బలమైన విషయాలను కనుగొనుటకు వారితో చాలా సన్నిహితంగా పని చేయాలి.

## ముగింపు

కొందరు క్రైస్తవుల జీవితాలలో పాపము కలదు కాబట్టి మనము వారిని నిరీక్షణలేని వారిగా పరిగణించినట్టయితే, వారి జీవితాలలో ఏదైనా మంచి క్రియను ఆజ్ఞాపించుటకు మనము నిర్లక్ష్యము చూపినవారమైతే, కేవలము ఏమి తెలియని అమాయకులైనవారుస పరిపూర్ణులు కానివారు మాత్రమే వృద్ధిసాధించగలరని మనము అనుకొనినట్టయితే, 1 థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రికలో సమీపించిన మార్గమును గమనించుటవలన మనము సహాయమును పొందగలము.

థెస్సలొనీకయులు యేసు అను తమ నాయకుని అనుసరించుటయనే గొప్ప పనిని చేసియున్నారు. మన గురించి ఏమిటి? ఆయనను అనుసరిస్తూ, ఆయన మాటను అందరి మాటకంటేపైగా స్వీకరిస్తూ, ఆయనను మన దైనందిక మాదిరిగా ఉపయోగించుటయే మన ఉద్దేశమా? యేసు యొక్క వైఖరిని మరియు క్రియలను తమ ఉపదేశకులు ప్రదర్శించుటను థెస్సలొనీకయులు చూచిరి. యిట్టిది తమ యజమానిని అనుసరించుటను నేర్చుకొనుటకు వారికి సులభతరము చేసింది. మన గురించి ఏమిటి? మనము మంచి మాదరికొరకు చూస్తున్నామా? వారిని మెచ్చుకొనుచూ వారిని చూస్తూ ఎలా జీవించాలో నేర్చుకొనుచున్నామా? యితరులచే ప్రదర్శించబడిన యేసు యొక్క జీవితమును అనుసరిస్తూ అనుభవపూర్వకంగా మనము మన నాయకుని యొక్క మార్గములను అనుసరించుటకు నిశ్చయించుకొన్నామా? మనము యేసు చేయు మంచి క్రియలను ప్రదర్శించుటకు యితరులకు వదిలిపెట్టుతున్నామా? “నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి” (1 కొరింథీయులకు 11:1) అని పౌలు చెప్పినట్టు మనము చెప్పగలమా? “మరియు మీరు నావలన ఏమి నేర్చుకొని అంగీకరించితిరో, నాయందున్నట్టుగా ఏవి వింటిరో ఏవి చూచితిరో, అట్టివాటిని చేయుడి; అప్పుడు సమాధాన కర్తయగు దేవుడు మీకు తోడైయుండును” (ఫిలిప్పీయులకు 4:9) అని ఆయన చెప్పాడు. ఈ విధముగా చెప్పగలిగినట్టు జీవించుదుము రండి!

మన నాయకుని అనుసరించుటవలన వచ్చు ప్రతిఫలమేమి? ఆయనతో పాటు పరలోకములో ఉండుట. 1 థెస్సలొనీకయుల పత్రిక అంతటిలో సాగు ప్రధాన అంశమేమనగా, యేసు తిరిగివచ్చుట. ఇది ప్రతి అధ్యాయములోను ప్రస్తావించబడినది (1:10; 2:19; 3:13; 4:14–17; 5:1–3, 23). యేసు తిరిగి వచ్చుటపై విశాలమైన దృష్టి ఉంచుటకు కారణం దాని గూర్చి థెస్సలొనీకయులకు తెలియకపోవుటకాదు లేదా వారి జీవితములను మార్చుకొనుటకు వారిని భయపెట్టుటకై కాదు. ఈ విషయాన్ని ప్రత్యేకపరచి చూపుటకై గల ప్రధాన కారణమేమనగా, జీవితముపై ఒక అనుకూలమైన మరియు పరిణితి చెందిన దృక్పథము పెంపొందించుకొనుటలో వారికి సహాయపడుటకు. వారు యేసులా ఉండకోరుదురు మరియు ఆయనతో పాటు యుండుటకై ఎదురు చూచెదరు.

థెస్సలొనీకయులు క్రీస్తునందు తమ నూతన జీవితాలకు ఒక గొప్ప ప్రారంభమును యిచ్చిరి. వారు అలా పరిపూర్ణులగుచూ ఉందురు. వారి యొక్క ముగింపు ప్రభువు సమక్షములో నిత్యత్వమైయున్నది!

యేసు తిరిగి రానున్నాడన్న విషయమును మరలా మరలా జ్ఞాపకము చేయుట నిరీక్షణకు ఒక మూలమైయున్నది. అసంపూర్ణ లోకములో క్రైస్తవులు ఎల్లప్పుడు ఈ భూమిపై ఉండువారు కారు. పునరుత్థానుడైన యేసునందు మన నమ్మకము యొక్క అర్థము ఏమనగా, మనము ఆయన రాకడకై ఎదురుచూడగలవారమగుట, ఆయనతోను, ఆయనను అనుసరించినవారితోను తిరిగి ఐక్యం చేయబడుట. ఇది మృతులైన వారి విషయంలో వాస్తవము, ఖచ్చితముగా అదే విధముగా జీవించుచున్నవారి విషయంలో కూడ అది వాస్తవము, అయితే, జీవితమునకు అంతము, మరణము అని వక్కాణించుట కాదు – యేసు వచ్చుటకు ముందు అనేకులు మృతి చెందినప్పటికి 1 థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రిలో నొక్కిచెప్పబడిన విషయము, నిత్య జీవము, అది ఇప్పుడు మొదలై యేసు వచ్చినప్పుడు ఆయనతో పాటు నిత్యత్వములో అనుభవించబోవునది. ఈ జీవితములోను మరియు తరవాత జీవితములోను మనము మన నాయకుని అనుసరించవలసినవారమైయున్నాము. క్రైస్తవుల గొప్ప నిరీక్షణ ఏమనగా, మహిమలో యేసును అనుసరించుట!